క్లుప్తంగా

కాపు సంఘం పదవికి కవిత రాజీనామా

హన్మకొండ: హనుమకొండ మున్నూరుకాపు సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి పదవికి రాజీనామా చేసినట్లు కత్తుల కవిత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తన వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా చేస్తునట్లు కవిత పేర్కొన్నారు.రాజీనామాను ఆమోదించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త దశరథం పటేల్ మరో ప్రకటనలో తెలిపారు.

అంబేడ్కర్ సేన జిల్లా కన్వీనర్‌గా సాంబయ్య



కాజీపేట రూరల్ : నగరంలోని 47వ డివిజన్ బాపూజీనగర్‌కు చెందిన పోతుల సాంబయ్య అంబేడ్కర్ సేన వరల్డ్ ఆర్గనైజేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్‌గా పోతుల సాంబయ్య నియామకమయ్యారు. మంగళవారం ఆల్ ఇండియా అంబేడ్కర్ సేన వరల్డ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రెడ్డిమల్ల శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. సాంబయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ ఆశయసాధన కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

రాజీర్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వాణిజ్యశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ జర్పుల రాజీర్‌కు కేయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. యూనివర్సిటీలోని వాణిజ్యశాస్త్ర విభాగంలో పరిశోధకుడిగా రోల్ ఆఫ్ ఫారెన్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ ఇన్ ఇండియన్ క్యాపిటల్ మార్కెట్ అనలైటికల్ స్టడీ అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి రాజీర్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య పి మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం రిటైర్డ్ ఆచార్యులు కె.ఓంప్రకాష్ పర్యవేక్షణలో రాజీర్ తన పీహెచ్‌డిని పూర్తిచేశారు.

కేడీసీలో సన్మానం

కాకతీయ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ డాక్టరేట్‌ను పొందిన రాజీరును మంగళవారం ఆ కళాశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి, అధ్యాపకులు శాలువాతో సన్మానించారు.

పకీర్ కుల అధ్యక్షుడిగా ఎండీ ఫిరోజ్ ఎన్నిక



ఖిలా వరంగల్ : నగరంలోని శంభునిపేట ఏరియా పకీర్ (ప్కుత్రాబిరాదరీ చౌదరినాయక్) కుల అధ్యక్షుడిగా శంభునిపేటకు చెందిన ఎండీ ఫిరోజ్, ఉపాధ్యక్షుడిగా ఎండీ బషీర్‌ను ఏకగ్రీవంగా నియమితులయ్యారు. మంగళవారం 37వ డివిజన్ గిరిప్రసాద్‌నగర్‌లో పకీర్ కుల జిల్లా అధ్యక్షుడు ఎండీ ఉల్ఫత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎండీ ఉల్ఫత్ వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఫిరోజ్, బషీర్ మాట్లాడుతూ పకీర్ కులస్తుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్రీశ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రం ఆవరణలో కొలువు దీరిన సత్యభామ, రుక్మిణి సమేత కృష్ణ స్వామికి వసంతోత్సవ వేడుకలు మంగళవారం అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు 5 కిలోల గులాలు వర్ణంతో పాటు 21 లీటర్ల పాలతో అభిషేకం జరిపించారు. కార్యక్రమంలో దేవాలయ ఇన్‌చార్జ్‌భాస్కర్‌రావు, అర్చకులు హరిస్వామి, ఆనంద్ శర్మ పాల్గొన్నారు.

ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి



కాజీపేట: పట్టణశివారులో ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్ట్‌ను మంగళవారం సాయంత్రం ఏసీపీ డేవిడ్‌రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది వాహనాల రాకపోకలను నియంత్రించడంతో పాటు తనిఖీలు చేపట్టిన విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. అధికార, ప్రతిపక్షం అంటూ లేకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా ఆపి సోదాలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సీఐ రాజు, ఎస్సై లలిత, సిబ్బంది ఉన్నారు.

వల్లభాయ్ పటేల్ సేవలు ఆదర్శనీయం

- పీటీసీ ప్రిన్సిపాల్ పూజ, కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి



మామునూరు: పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి

మామునూరు: స్వాతంత్య్ర ఉద్యమకారుడు, దేశ తొలి మాజీ హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని టీఎస్ఎస్పీ 4, 5 బెటాలియన్ల కమాండెంట్స్ శివప్రసాద్‌రెడ్డి, పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ సూచించారు. వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు, జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మంగళవారం మామునూరులోని బెటా లి యన్లు, పీటీసీ ప్రాంగణంలో ఆయా పరిపాలన అధికారుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ పటేల్ దేశానికి చేసిన త్యాగాలు చిరస్మరణీయమన్నారు. తమ ఐక్యతను ప్రపంచానికి చాటుదామని పోలీసు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బదిలీపై వెళ్తున్న యూనిట్ ఆసుపత్రి డాక్టర్ విజయకుమార్‌ను కమాండెంట్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏసీలు జయరాం, రాంబాబు, డాక్టర్ విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు రమేష్ , శోభన్, వెంకటేశ్వర్లు, దయాశీల, రాజ్‌కుమార్, అశోక్, పీటీసీ డీఎస్పీలు రమేష్, శ్రీనివాస్, బిక్షపతి, పాండు నాయక్, మహేష్, వడ్డెనరేష్, నరేష్‌కుమార్,రవికిరణ్, ఏఎల్ఐలు గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

సమైక్య స్ఫూర్తిని నింపిన వల్లభాయ్ పటేల్



హన్మకొండ: చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

హన్మకొండ: తొలి ఉపప్రధాని, తొలి హోంశాఖ మంత్రి వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఏకఖండంగా తీర్చిదిద్ది మనలో సమైక్య స్ఫూర్తిని నింపారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చిత్రపటానికి వెంకటేశ్వర్‌రెడ్డి, కాలనీ వాసులు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మనోహర్, శ్రీనివాస్, కుమార్ రెడ్డి, సిరిమల్లె ప్రవీణ్, శ్రవణ్, రాజ్ కుమార్, వెంకటేష్, మల్లేశం, అరుణ్, పాల్గొన్నారు.

దేశాన్ని ఐక్యం చేసిన మహనీయుడు..

కాశిబుగ్గ : స్వాతంత్య్ర దేశాన్ని ఐక్యం చేసిన మహనీయుడు వల్లాభాయ్ పటేల్ అని మాజీ మేయర్ టి.రాజేశ్వరరావు అన్నారు. మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో వెంకట్రామ జంక్షన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుసుమ సతీస్, వెంకటరమణ, విద్యాసాగర్, పరమేశ్వర్, హరిశంకర్, రంజిత్,రఘునారెడ్డి, లూథర్, సతీష్, సుజాత పాల్గొన్నారు.

డీవైఎస్ఓ కార్యాలయంలో...

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు, జాతీయ ఐక్యతా దినోత్సం ఓ సిటీలోని జిల్లా యువజన క్రీడల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ సత్యవాణి, కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలల్లో జాతీయ సమైక్యతా దినోత్సవం



కేయూ క్యాంపస్ : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్ సైన్స్‌కళాశాలలో, మహిళా పీజీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని ఆయా కళాశాలలో జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య జి.హనుమంతు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చందులాల్, శ్రీదేవి, శ్రీనివాస్, మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సౌజన్యలు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కవిత విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళా శాలలోజాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఏక్తాదివస్ ప్రతిజ్ఞను ప్రిన్సి పాల్ రాజారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం రాంబాబు, వినోద్‌రావు చేయించారు.

ఒకేషనల్ కళాశాలలో

ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏక్తావస్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, ఆ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. సుబేదారి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నెహ్రూ విద్యార్థులచే ప్రతిజ్ఞచేయించారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

కాజీపేట అర్బన్ : హన్మకొండ హంటర్‌రోడ్డులోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వరంగల్ వెస్ట్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ సమైఖ్యత ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ప్రిన్సిపాల్ దయాకర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇనుగాల రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిపై దాడి హేయమైన చర్య

- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ : మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

హన్మకొండ: బీఆర్ఎస్ అభ్యర్థులపై భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గుండాలను, రౌడీలను ప్రోత్సహిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులపై భౌతిక దాడులను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్‌లకు దశలవారీగా కాంగ్రెస్ కుట్రలపైన వినతి పత్రాలు అందజేస్తామన్నారు. సమావేశంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్‌రాజు యాదవ్, పశ్చిమ ఎన్నికల ఇన్‌చార్జ్ మర్రి యాదవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జకార్య, సారంగపాణి, రమేష్, రజనీకాంత్, జనార్ధన్, రవీందర్ పాల్గొన్నారు.

హన్మకొండ: పేదల మనిషి దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకుందామని బీఆర్ఎస్ పశ్చిమ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. నగరంలోని 10వ డివిజన్ పరిధిలోని మచిలీబజార్, బొందివాడ, నబీఖానగల్లీ లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాజీపేట: ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న వినయన్నను మరోమారు గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఉందని భవన ని ర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి అన్నారు. 62వ డివిజన్ రహమత్‌నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

కాజీపేట రూరల్ : ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగరావు అన్నారు. నగరంలోని 47వ డివిజన్ బాపూజీనగర్ 147, 151వ పోలింగ్ బూత్‌ల పరిధిలో మంగళవారం ఇంటింటికి పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు.

ఫార్మసీ కౌన్సిల్ బ్యాలెట్స్ రాలేదని ఫిర్యాదు

నయీంనగర్ : ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్స్ పోస్ట్‌లో ఇంకా తమకు రాలేదని ఫార్మసిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్టుల అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు ఉప్పు భాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 54,320 మంది ఫార్మసిస్టులు ఓటు హక్కు కలిగి ఉన్నారని, కాని చాలా మందికి పోస్టల్ బ్యాలెట్ అందలేదని ఫిర్యాదు వస్తున్నాయన్నారు. చీఫ్ సెక్రటరీ, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, రిటర్నింగ్ అధికారి, పోస్టల్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఉద్యోగికి పదవీ విరమణ సహజం

వరంగల్ అర్బన్ : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని బల్దియా అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. సోమవారం బల్దియా అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన సామరాతి ప్రమీల పదవీ విరమణ కార్యక్రమాన్ని జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాలతో సత్కరించి, మెమోంటోను బహూకరించారు. కార్యక్రమంలో సీఎంహెచ్ఓ రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీను, ధర్మ రాజు, బిక్షపతి, భాస్కర్, సంతోష్ పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు



ఆయుధాలను పరిశీలిస్తున్న అధికారులు

మామునూరు: ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే చెడును విడనాడి మంచి మార్గంలో నడవాలని, చదువుతోనే సమాజం గుర్తింపు లభిస్తోందని పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మంగళవారం మామునూరు పోలీస్ శిక్షణ కళాశాలలో పరిపాలన విభాగం అధికారుల ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలే పోలీసులకు స్ఫూర్తిదాకమని కొనియాడారు. అనంతరం పలు రకాల ఆయుధాలను ప్రదర్శించారు. అదేవిధంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా క్యాంప్ హైస్కూల్, కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులకు అధునాతన ఆయుధాలు, వాటి పనితీరు, చట్టాలు, కేసులు, రికార్డులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎస్పీలు రమేష్, శ్రీనివాస్, బిక్షపతి, పాండు నాయక్, శర్మ, సీడీఐలు నవీన్, మహేష్, సీఎల్ఐలు వడ్డె నరేష్, ఎస్సైలు గోవర్ధన్, సత్యనారాయణ, సమ్మిరెడ్డి, దీప రామక్క, రాజేష్, దశరథం, సుధాకర్, అరుణ, పీఆర్ఓ రామాచారి పాల్గొన్నారు.

పింగిళి కళాశాలను సందర్శించిన వీసీ



జనరల్స్‌ను ఆవిష్కరిస్తున్న కేయూ వీసీ రమేష్

హన్మకొండ అర్బన్ : వడ్డెపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలను కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య టి.రమేష్ మంగళవారం సందర్శించారు. కళాశాలలోని పరీక్షల నియంత్రణ విభాగంలో స్ట్రాంగ్‌రూమ్, అడిషనల్ కంట్రోలర్స్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగాన్ని ఆయన ప్రారంభించారు. కళాశాలలో జరుగుతున్న ఐదో సెమిస్టర్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అనంతరం కళాశాలలో జువాలజీ విభాగం, మైక్రోబయాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వారు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'బయో డైవర్సిటీ కన్జర్వేషన్ ఇష్యూస్ అండ్ చాలెంజస్' అంశంతో నిర్వహించిన జాతీయ సదస్సుకు సంబంధించి 35 పత్రాలతో కూడా యూజీసీ కేర్-1 మల్టీ డిసిప్లినరీ జనరల్‌తో పాటు బయోటెక్నాలజీ విభాగ అధ్యాపకురాలు డాక్టర్ మహిత సంపాదకత్వం వహించి రచించిన యూజీ సిలబస్‌కు చెందిన 'ప్లాంట్ బయోటెక్నాలజీ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే బెస్ట్ రీసెర్చ్ అవార్డు అందుకున్న వృక్షశాస్త్ర విభాగాధిపతి పార్వతిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి,వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, పరీక్షలు నియంత్రణాధికారి రామకృష్ణారెడ్డి, ఆకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.పార్వతి, పరీక్షల ఉపనియంత్రణాధికారి రేణుక, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



హన్మకొండ : పద్మకు బొట్టు పెడుతున్న మహిళ



ఖిలావరంగల్: ఇంటింటి ప్రచారంలో ప్రదీప్‌రావు

హన్మకొండ: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ వి.మురళీధర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం హనుమకొండలోని 30, 8వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి రావు పద్మ ప్రచారం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వరంగల్ అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వరంగల్‌కు చేసింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, రావుల కిషన్, సంతోష్‌రెడ్డి, సదానందంగౌడ్, జితేందర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ పశ్చిమ అభ్యర్థి రావు పద్మ అన్నారు. మంగళవారం ఉదయం హనుమకొండలోని భద్రకాళిబండ్ వద్ద ప్రచారంలో భాగంగా వాకర్స్‌ను కలిసి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలి : ప్రదీప్‌రావు

ఖిలా వరంగల్: ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలని బీజేపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. మంగళవారం వరంగల్ 37వ డివిజన్ తూర్పు కోటలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కందిమళ్ల మహేష్, పిట్టల కిరణ్ ఆధ్వర్యంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పలు పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలకు ప్రదీప్‌రావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రఘునాథ్, ప్రభాకర్, అచ్చ విద్యాసాగర్, వన్నాల వెంకటరమణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి 'జూడో'కు గుడిబడి విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఇన్‌చార్జ్ హెచ్‌ఎం

కాశిబుగ్గ : వరంగల్ కెమిస్ట్రి భవన్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూడో పోటీలో స్థానిక నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(గుడిబడి) విద్యార్థులు రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం టి.కుమారస్వామి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 కేజీల విభాగంలో వంకిడి సిరిచందన, 32 కేజీల విభాగంలో సింగారపు మనస్విని, 44 కేజీల విభాగంలో మునావత్ స్వాతి, 35 కేజీల విభాగంలో అజ్మీర అక్షయ్, 40 కేజీల విభాగంలో మంద సందేష్, 50 కేజీల విభాగంలో బలభద్ర హరిచరణ్‌లు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. వీరి విజయానికి కృషి చేసిన కోచ్ లింగమూర్తి, పీఈడి వై.నారాయణను ఆయన అభినందించారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్

వరంగల్ అర్బన్ : కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముమ్మరంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్ ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో బయాలజిస్ట్ మాధవరెడ్డితో కలిసి అర్బన్ మలేరియా, శానిటేషన్ సిబ్బందితో సంయుక్త సమావేశాన్ని నిర్వహించి సూచనలు చేశారు.ఆయన మాట్లాడుతూ గ్రేటర్ కమిషనర్ ఆదేశానసారం 66 డివిజన్ల వారీగా దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణ విధిగా సేకరించాలన్నారు. శానిటరీ సూపర్‌వైజర్లు, హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఏనుమాములలో ఎన్నికల ప్రచారం

వరంగల్ : వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యాపారుల సంఘం, చాంబర్ ఆఫ్ కామర్స్, హమాలీలు, దాడు వాయిలు, గుమస్తాలు, ఎడ్ల మోత కార్మికులు, చాటకూలి మహిళలు, కార్మికులను కలిశారు. దీంతో మార్కెట్‌లో క్రయవిక్రయాలు 2 గంటల పాటు నిలిచిపోయాయి. మార్కెట్‌కు వచ్చిన రైతులు కొంత ఇబ్బందులు పడ్డారు.

సంక్షిప్త సమాచారం

కొత్త ఓటరు నమోదుపై అవగాహన



ఖిలా వరంగల్: పడమరకోట జంక్షన్‌లో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం ఓటు ఆవశ్యకత, కొత్త ఓటరు నమోదుపై స్వయం సహాయక బృంద సభ్యులు, రిసోర్స్ పర్సన్స్, ఓబీ మెంబర్స్ ప్లకార్డులతో అవగాహన, చైతన్య ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా సీప్ నోడల్ అధికారి నరసింహామూర్తి హాజరై ఓటరు చైతన్య ర్యాలీని ప్రారంభించి ఓటు విలువను వివరించారు. టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేష్‌కుమార్, టీఎంసీ రమేష్, సీఓ ప్రవీణ్, ఆర్పీలు పాల్గొన్నారు.

అల్వార్‌దాస్ ఆశయాలను కొనసాగించాలి



విద్యారణ్యపురి: వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు సుంకరి అల్వార్‌దాస్ ఆశయాలను కొనసాగించాలని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగ గోపాల్‌రెడ్డి అన్నారు. హనుమకొండలోని ప్రతాపరుద్ర కాలనీలో అల్వార్‌దాస్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజం, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఆయన సూచించిన మార్గంలో పయనించాలన్నారు. అసోసియేషన్ బాధ్యులు అనంత్‌కుమార్, నర్సయ్య, అలీ, సురేందర్, భిక్షపతి, లక్ష్మయ్య, సత్యనారాయణ, జయప్రసాద్, పాల్గొన్నారు. తొలుత అల్వార్‌దాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పూర్వవిద్యార్థులతో వర్సిటీ ప్రతిష్ట

కేయూ క్యాంపస్: పూర్వవిద్యార్థులతో విశ్వవిద్యాలయం ప్రతిష్ట పెరుగుతుందని కేయూ వీసీ తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగం పూర్వ విద్యార్థి బెంగళూరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ గణితశాస్త్ర విభాగ ఆచార్యులు తిరుపతి మర్యాదపూర్వకంగా మంగళవారం యూనివర్సిటీలో వీసీని కలిశారు. 1999–2001 బ్యాచ్‌కు చెందిన తిరుపతిని వీసీ శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో గణితవిభాగం ఆచార్యులు పి.మల్లారెడ్డి, రిటైర్డ్ ఆచార్యులు శ్రీనివాస్‌పాల్గొన్నారు.

నరకాసురవధ పోస్టర్ ఆవిష్కరణ

కరీమాబాద్ : వరంగల్ ఉర్సు రంగలీల మైదానంలో నవంబర్ 11న నిర్వహించనున్న నరకాసుర వధ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం వరంగల్ తూర్పు ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, కనుకుంట్ల రవి, రామ్మూర్తి, కుమార్, గౌతం, సురేష్, కొమురెల్లి, శివ, నర్సింహులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



వరంగల్ : నగరంలోని 27వ డివిజన్ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పులువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హనుమకొండలోని కొండా సురేఖ నివాసంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి తూర్పు అభ్యర్థి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మరళీధర్ రావులు కండువాలు కప్పి ఆహ్వానించారు. కొండా సురేఖ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులకు అండగా ఉంటామని తెలిపారు. చేరిన వారిలో కర్రె వినీత్, గొల్లపల్లి శ్రవణ్, మంద రాకేష్, ఇనుగాల అనిల్, అభిషేక్, కిరణ్ ఉన్నారు.

మామునూరు: ఖిలా వరంగల్ మండలం బొల్లికుంటకు చెందిన వరంగల్ ఉమ్మడి జిల్లా తెలంగాణ జాగృతి యువత అధ్యక్షుడు సోల్తి కిషోర్‌గౌడ్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. పరకాల నియోజకవర్గ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి అతనికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రేవూరి గెలుపు కోసం పనిచేస్తానని కిషోర్ పేర్కొన్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలి మృతి

హసన్‌పర్తి: దైవారాధన చేస్తుండగా చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఓ వృద్ధురాలు గాయపడింది. ఆమెను ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. నగరంలోని 2వ డివిజన్‌కు చెందిన నౌవడా జయలక్ష్మీ (65) ఈనెల 26న ఉదయం దైవారాధన కోసం దీపం వెలిగించి ఆరాధనలో లీనమైంది. అయితే ప్రమాదవశాత్తు దీపం వత్తులు చీరెకు అంటుకుని తీవ్రంగా గాయపడింది. వెంటనే ఎంజీఎంకు తరలించారు. ఐదరోజుల పాటు చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచింది. మృతురాలి కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కేయూ ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

రామన్నపేట : మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ రుద్రోజు విజయ్, పూల వినయ్‌కుమార్‌లకు మంగళవారం కోర్టు రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ వెంకన్న తెలిపారు. అలాగే మరో 45 మందికి 50,100 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా పట్టుబడ్డ నలుగురికి రూ.2800 జరిమానా విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

బెల్ట్‌షాప్‌పై పోలీసుల దాడి

వరంగల్ క్రైం : సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెపల్లిలో ఎలాంటి అనుమతి లేకుండా నడుస్తున్న బెల్ట్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి రూ. 6,340 విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. దాడుల్లో ఇన్‌స్పెక్టర్ రాంబాబు, ఎస్సై శరత్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మడికొండ: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ సూచించారు. మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కడిపికొండ, అయోధ్యపురం, మడికొండలో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఓటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మడికొండ ఇన్‌స్పెక్టర్ వేణు, ఎస్సైలు జక్కుల రాజబాబు, దివ్య, బీఎస్ఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.